క్లుప్తంగా

రెండు నుంచి కాంగ్రెస్ పాదయాత్ర

చిన్నకోడూరు(సిద్దిపేట): స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఏప్రిల్ రెండు నుంచి ప్రతి గ్రామంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటికీ వివరిస్తామన్నారు. పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల పరిధిలోని కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన బైరెస్ లచ్చవ్వ కుటుంబానికి సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పరశురాములు, రాజేశ్, ప్రశాంత్, జయంత్, గణేశ్ పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తి అవసరం



పోటీలు ప్రారంభిస్తున్న రాంరెడ్డి

తొగుట(దుబ్బాక): యువకులు చదువుతో పాటు ఆటలపైనా దృష్టి సారించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి సూచించారు. ఉగాది పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని మల్లన్న సాగర్ రిజర్వాయర్ కట్టవద్ద ఆదివారం నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు తనవంతు సహకారం అందిస్తా న్నారు. క్రీడల్లో వెంకట్రావుపేట, జప్తిలింగారెడ్డిపల్లి, కొల్గూరు టీంల మధ్య మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో స్వామిగౌడ్, వెంకటేశ్, స్వామి, ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు



సరుకులు అందజేస్తున్న ప్రవీణ్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): పండుగలు మతసామరస్యానికి ప్రతీకలని ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ వెలుపుల స్వామి అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపేటలో రంజాన్ పర్వదినం సందర్భంగా 32 ముస్లిం కుటుంబాలకు ఆదివారం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు తనవంతు సహాయం అందించడంలో ముందుంటానన్నారు. అలాగే పెద్ద మాసాన్‌పల్లిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పన్యాల ప్రవీణ్‌రెడ్డి 12 ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, యాఖుబ్, మోహినుద్దీన్, జలీల్, అక్బర్, పాష, గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మశాలీల అభివృద్ధికి కృషి



అర్చకుడు కృష్ణమూర్తితో సంఘం నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పద్మశాలీలు అని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని పద్మశాలి సంఘం అధ్యక్షుడు కాముని రాజేశం అన్నారు. స్థానిక మార్కండేయ దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ పద్మశాలీలు వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యదర్శి చేర్యాల మల్లికార్జున్, ఉపాధ్యక్షులు శ్రీహరి రవితేజ, అంకం రాజేశం, సిరివాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయ కమిటీ చైర్మన్‌గా కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డి రామాలయం కమిటీ చైర్మన్‌గా తోట కమలాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీని ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా కమ్మరి స్వామి, తోకల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుంట రాజు, సంయుక్త కార్యదర్శులుగా ధర్మారం మల్లయ్య, ధార మల్లయ్య, కోశాధికారిగా నేరండ్ల రాజు, కార్యవర్గ సభ్యుడిగా బోయిని శ్రీనివాస్ పసులకాడి తిరుపతి, ఏగుర్ల మల్లేశం బెక్కంటి యాదయ్య, అంజిరెడ్డి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

మునిపల్లి(అందోల్): ఉగాదిని పురస్కరించుకొని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం అంతారం జీవన్ముక్త సంస్థానంలో సంస్థాన పీఠాధిపతి జ్ఞానేశ్వర్ మహరాజ్ ఆధ్వర్యంలో పాండురంగ విఠలేశ్వర, రుక్మాబాయితో పాటు జీవన్ముక్త మహరాజ్, భ్రమరాంభ మల్లికార్జున స్వామికి పూజలు నిర్వహించి, హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు.



బెజ్జంకిలో గుట్ట చుట్టూ ఎడ్లబండ్లను తిప్పుతున్న రేగులపల్లె రైతులు



మిరుదొడ్డి(దుబ్బాక): పంచాంగాన్ని చదివి వినిపిస్తున్న పండితుడు



దుబ్బాక బాలాజీ ఆలయంలో..

విశ్వావసు.. ఆకాంక్షలు తీర్చు

- ఘనంగా ఉగాది వేడుకలు
- ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు

తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని ప్రజలు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. విశ్వావసు నామ సంవత్సరాదికి జిల్లా వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మామిడి తోరణాలు కట్టి అందంగా అలంకరించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని స్వీకరించారు. కొత్త సంవత్సరంలో తమ ఆశలు, ఆకాంక్షలను తీరాలని కోరుకున్నారు. పలు ఆలయాల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



గజ్వేల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



మద్దూరు(హుస్నాబాద్): లద్నూరులో..



దుబ్బాకటౌన్: రాయపోల్‌లో ..



సిద్దిపేట: ఆలయంలో భక్తుల సందడి



హుస్నాబాద్‌రూరల్: రాజేశ్వరస్వామి ఆలయంలో..



చిన్నకోడూరు(సిద్దిపేట): ఉగాది పచ్చడి స్వీకరిస్తున్న కుటుంబ సభ్యులు

మహదేవుని మల్లికార్జున్‌కు ఉగాది పురస్కారం



పురస్కారం అందుకొంటున్న మల్లికార్జున్

కొమురవెల్లి(సిద్దిపేట): మల్లికార్జున స్వామి ఆలయ ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్ ఉగాది పురస్కారాన్ని అందుకొన్నారు. రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఆయనకు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై యేళ్లుగా స్వామికి సేవ చేసినందుకు ప్రభుత్వం గుర్తించిందని, అందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

ఉగాదిలక్ష్మిగా విద్యాసరస్వతి



ఉగాదిలక్ష్మిగా అమ్మవారు

వర్గల్(గజ్వేల్): తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేళ వర్గల్ క్షేత్రంలోని విద్యాసరస్వతి అమ్మవారు ఆదివారం ఉగాది లక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పట్టువస్త్రాలు, ఆభరణాలు, పూలమాలికలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తీర్థంగా స్వీకరించారు. అర్చకులు ప్రవీణ్‌శర్మ పంచాంగ పఠనం చేశారు.

ఆసుపత్రి వద్ద మరోసారి ఆందోళన

సముదాయించిన సీఐ సైదా



ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

గజ్వేల్‌రూరల్: వైద్యుల నిర్లక్ష్యంతోనే చిన్నారి మృతి చెందిందని, తమకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆదివారం మరోసారి గజ్వేల్‌లోని పిడిచెడ్ రోడ్డు మార్గంలోగల ప్రైవేటు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. రాయపోల్‌కు చెందిన శ్రీకాంత్-ఉమారాణి దంపతుల మూడు నెలల కూతురు సాన్విక మృతి చెందగా శనివారం అర్ధరాత్రి వరకు ఆందోళన చేపట్టిన బాధిత కుటుంబ సభ్యులు తిరిగి ఆదివారం సైతం మరోసారి ఆసుపత్రి ఎదుట బైఠాయించారు. విషయం తెలుసుకున్న సీఐ సైదా ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్నవారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మృతి చెందిన చిన్నారి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని సముదాయించారు. దీంతో వారు ఆందోళన విరమించారు.

బీసీ రిజర్వేషన్ల శాతం పెంచాలి

సిద్దిపేటకమాన్: బీసీ రిజర్వేషన్లు 42 శాతం నుంచి 56 శాతానికి పెంచాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జిల్లా ముఖ్య కార్యాకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల పక్షపాతిగా ఉన్న ఏకైక పార్టీ బీఎస్పీ మాత్రమే అన్నారు. కార్యక్రమంలో యాదగిరి, రవీందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

పటాన్‌చెరు: ఏప్రిల్ 4,5 తేదీల్లో జోగిపేటలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు సాక్షి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతున్న సంఘం అన్నారు. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు నినాదంతో ఎస్ఎఫ్ఐ అనునిత్యం విద్యారంగ సమస్యలపై పోరాడుతోందని చెప్పారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి మహాసభ చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

ముస్లింలకు నిత్యావసరాల పంపిణీ



నిత్యావసర కిట్లను అందజేస్తున్న సభ్యులు

నారాయణఖేడ్: నిరుపేద ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పలు పేద ముస్లి కుటుంబాలకు నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. డీసీసీ ప్రధానకార్యదర్శి, లయన్స్ క్లబ్ జిల్లా డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి వివిధ సామగ్రి కిట్లను అందించారు. వెంకట్‌రావు, పండరినాథ్, చంద్రశేఖర్, రవికుమార్, రాజ్‌కుమార్, యూసుఫ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

కాంగ్రెస్ నేత శ్రీనివాస్‌రెడ్డి



మల్లన్న ఆలయం వద్ద పనులు ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లి సింగరాల మల్లన్న దేవాలయం వద్ద రూ.55 లక్షలు, లింగాపూర్ పెద్దమ్మ దేవాలయం వద్ద రూ.15 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా జప్తిలింగారెడ్డిపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు స్వామి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు నరేందర్‌రెడ్డి, నిరంజన్, భూపాల్‌రెడ్డి, అనిల్, కొండల్‌రెడ్డి, కనకయ్య, సత్తయ్య, స్వామి, నరేశ్, షఫీ, సాజిద్, ఆంజనేయులు, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రజల్లో ప్రశ్నించే తత్వం రావాలి



బాల్‌రెడ్డిని సన్మానిస్తున్న రచయితలు, నాయకులు

గజ్వేల్‌రూరల్: ప్రజల్లో ప్రశ్నించే తత్వం రావాలని ఉపాధ్యాయదర్శిని పత్రిక సంపాదకుడు ప్రకాశ్‌రావు అన్నారు. గజ్వేల్‌లో సకల జనుల రచయితల సంఘం, టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ శ్రమజీవుల కష్టాల నుంచి కవి పుట్టుకొస్తాడని, ఉద్యమ అవసరాల కోసం సాహిత్యం పుడుతుందన్నారు. వారి వారసత్వాన్ని కొనసాగించడమే నేటి కవుల కర్తవ్యం అని చెప్పారు. కవులు, కళాకారులు ప్రతిపక్ష పాత్ర నిర్వర్తిస్తూ ప్రజలకు అండగా నిలబడాలని కోరారు. ప్రజా సమస్యలను ఇతి వృత్తాలుగా తీసుకొని రచనలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు బాల్‌రెడ్డిని సన్మానించారు. సకల జనుల రచయితల సంఘం అధ్యక్షుడు కటుకం రాజయ్య, టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్త పరమేశ్, టీపీటీఎఫ్ బాధ్యులు రాజయ్య, రాజులు, పాపిరెడ్డి, మంజుల, నరేందర్ పాల్గొన్నారు.

శత శాతం లక్ష్యం

ఇంటి పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్

- 90 శాతం వడ్డీ రాయితీ ఆఫర్
- ప్రజల నుంచి మంచి స్పందన



మున్సిపల్ కార్యాలయ భవన

హుస్నాబాద్: మున్సిపల్ పరిధిలో శత శాతం పన్నుల వసూలే లక్ష్యంగా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలోగా పూర్తిస్థాయిలో ఇంటి పన్నులు వసూలు చేయాలని అధికారులు ధ్యేయంగా పెట్టుకొన్నారు. మున్సిపల్ నిర్వహణ, సిబ్బంది వేతనాలు, ఇతర అవసరాలకు జనరల్ ఫండ్ నుంచే ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల ద్వారా మున్సిపల్‌కు ఆదాయం ఎంతో.. ఖర్చు కూడా ఇంచుమించు అంతే ఉంటుంది.

ఆన్‌లైన్ అనుసంధానం

ప్రతి సేవకు పన్ను చెల్లింపులను ఆన్‌లైన్ ద్వారా అనుసంధానం చేస్తున్నారు. ఇళ్లు, దుకాణాలు, వ్యాపారుల నుంచి పన్నుల బకాయి రూ.1.73 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు రూ.1.23 కోట్లు వసూలు చేయగా ఇంకా రూ.50 లక్షలు వసూలు చేయాల్సి ఉంది. మార్చి 31లోగా శత శాతం వసూలు చేయాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లతో ఆరు బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ తిరుగుతూ పన్నులు వసూలు చేస్తున్నారు.

సెలవు దినాల్లోనూ..

అధికారులు సెలవు రోజుల్లో కూడా విధులు నిర్వహిస్తూ టార్గెట్‌ను అధిగమించేందుకు శ్రమిస్తున్నారు. శతశాతం పన్నులు వసూలు చేయాలని ప్రభుత్వం బకాయిదారులకు ఆఫర్ ఇచ్చింది. వన్ టైం సెటిల్‌మెంట్(ఓటీసీ) చేసుకున్న వారికి ప్రభుత్వం పన్ను వడ్డీలో 90 శాతం రాయితీ కల్పించింది. రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ అధికారులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపల్ నిర్వహణ మొత్తం జనరల్ ఫండ్‌పై ఆధారపడి ఉండటంతో దృష్టంతా టార్గెట్ పైనే కేంద్రీకరించారు.

ప్రభుత్వ బకాయిలు రూ.80 లక్షలు

మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి పన్నులు పేరుకుపోయాయి. ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు రూ.80 లక్షలు ఉంది. పన్నులు చెల్లించాలని ప్రభుత్వ కార్యాలయాలకు అధికారులు నోటీసులు జారీచేశారు. వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ కూడా సూచించారు. ప్రభుత్వం 90 శాతం వడ్డీ మాఫీచేసే గొప్ప అవకాశం ఇవ్వడంతో టార్గెట్ చేరుకొనేందుకు అధికారులకు కలిసి వస్తుంది. ఈ అవకావాన్ని ప్రజలు ఎంత వరకు సద్వినియోగం చేసుకుంటారో వేచి చూడాల్సిందే.

ప్రజలు సహకరించాలి



మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఇంటి, నల్లా పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి. ప్రజలు చెల్లించిన పన్నుల ద్వారానే మున్సిపల్ నిర్వహణ ఉంటుంది. 90 శాతం వడ్డీ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం చేస్తున్నాం. వడ్డీ రాయితీపై ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది.

– మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్, హుస్నాబాద్

అదనపు తరగతి గదులు నిర్మించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండల కేంద్రంలోని పూర్వ పాఠశాల సముదాయంలో తరగతి అదనపు గదులను నిర్మించాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రం అందజేశారు. అదనపు గదులను నిర్మిస్తే విద్యార్థులకు దూరభారం తగ్గుతుందని, ఇక్కడే చదువులు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రతాప్‌రెడ్డి, ప్రదీప్‌గౌడ్, సుధాకర్, ప్రవీణ్, రాములు, యాదగిరి, నర్సింహులు, అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.